వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, జనవరి 4, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## దువ్వాడ రైల్వే స్టేషన్‌లో ఆర్మీ జవాను ఆత్మహత్య



ఓ ఆర్మీ ఉద్యోగి రైలు పట్టాలపై పడుకొని బలవన్మరణానికి పాల్పడటం దువ్వాడ రైల్వే స్టేషన్ లో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన నీలాపు వెంకటరెడ్డి అనే సైనిక ఉద్యోగి దువ్వాడ రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్ ఫామ్ 1 వద్ద అందరూ చూస్తుండగానే, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫ్లాట్ ఫామ్‌పైకి రైలు వస్తుండటాన్ని గమనించిన అతను ఒక్కసారిగా పట్టాలపైకి దూకాడు. రైలు డ్రైవర్ వేగాన్ని తగ్గించేలోపే అతను పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు చక్రాల కింద మెడ తెగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన ప్రయాణికులు షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు దారితీసిన కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ సంఘటన చూపరుల హృదయాలను కలచివేసింది.



## ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

- ఘర్షణలు తగ్గించడంలో చైనా పాత్ర ఉందన్న పాక్ వాదన
- మే 6%-%10 మధ్య చైనా నిరంతర సంప్రదింపులు
- బీజింగ్ సింపోజియంలో వాంగ్ యీ వ్యాఖ్యలు
- మూడో పక్ష జోక్యం లేదన్న భారత్ స్పష్టం
- చైనా-పాక్ దగ్గరపడ్డంపై భద్రతా ఆందోళనలు

2లో

## తెలంగాణ నీళ్ల హక్కులపై పదేళ్ల మోసం

- పాలమూరును అటకెక్కించిన బీఆర్ఎస్: ఉత్తమ్
- పాలమూరు-రంగారెడ్డి చారిత్రక తప్పిదాలను సరిదిద్దుతున్నాం: ఉత్తమ్
- అప్పుల పాలన-ప్రాజెక్టుల శూన్యం
- పాలమూరు-రంగారెడ్డిపై కుట్రలు, కాలయాపన
- 90 టీఎంసీలతోనే ప్రాజెక్టు పూర్తి
- కాంగ్రెస్ హయాంలో చుక్కనీరు బయటకు పోనివ్వం

### కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటన

# రూ.35.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయం నిర్మాణానికి టిటిడి నిధులు**





జగిత్యాల, జనవరి 3 : వాయిస్ టుడే : ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) సహకారంతో రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి సభ్యులు పవన్ కళ్యాణ్‌తో కలిసి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ హెలిప్యాడ్‌కు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు

(మిగతా 2వ పేజీలో)



## మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం

- అకాపుల్కో సమీపంలో భూకంప కేంద్రం
- దక్షిణ, మధ్య మెక్సికోలో తీవ్ర ప్రకంపనలు
- ఇద్దరు మృతి, పలువురికి గాయాలు
- ప్రభుత్వం అప్రమత్తం-సహాయక చర్యలు ప్రారంభం
- ప్రెస్‌మీట్ మధ్యలోనే నిలిపివేత

మెక్సికోలో శక్తివంతమైన భూకంపం సంభవించి ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంప తీవ్రత 6.3గా నమోదైనటు

# డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

- జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్
- డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కిన సుధీర్ రెడ్డి
- డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా నిర్ధారణ

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి అరెస్ట్ అయ్యాడు. సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ టెస్టులో సుధీర్ రెడ్డికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. సుధీర్ రెడ్డితో పాటు మరొకరిని పోలీసులు

(మిగతా 2వ పేజీలో)





## జలాలపై చర్చ.. గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

- కీలక అంశంపై అసెంబ్లీలో చర్చ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న మంత్రి ఉత్తమ్
- బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పుపై ప్రస్తావన
- బీఆర్ఎస్ ఆరోపణలకు గట్టి సమాధానం
- బాధ్యతారాహిత్యంపై విమర్శలు

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కీలక చర్చ జరుగుతున్న వేళ బీజేపీ ఎమ్మెల్యేలు సభలో నిద్రిస్తున్న దృశ్యాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన జల వనరుల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని ఈ ఘటన ప్రతిబింబిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సభలో చోటుచేసుకున్న ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలను

# తిప్పికొట్టండి

- నిజాలు, గణాంకాలతో ప్రజల్లోకి వెళ్లాలి
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు
- బీఆర్ఎస్ పాలనలో జరిగిన జలద్రోహాన్ని బహిర్గతం చేయాలి
- ట్రైబ్యునల్ తీర్పు వరకూ చట్టబద్ధమైన మార్గమే
- 90 టీఎంసీల నీటి ప్రణాళికపై పూర్తి స్పష్టత
- తాగునీరు, రైతుల హక్కులపై ఎలాంటి రాజీ లేదు



కృష్ణా నది జలాల అంశాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారం తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఎం స్పష్టమైన రాజకీయ దిశానిర్దేశం చేశారు. కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులు, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మౌనంగా ఉండకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆదేశించారు. "వాళ్ల అబద్ధాలతో రాజకీయం చేస్తే, మనం నిజాలతో సమాధానం చెప్పాలి" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎలా తగ్గిందో, ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించుకుపోతే అప్పటి ప్రభుత్వం ఎలా కళ్లు మూసుకుని కూర్చుందో ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు.



# వెనెజులాపై అమెరికా దాడి

- అంతర్జాతీయ రాజకీయాల్లో పెను ప్రకంపన
- అధ్యక్షుడు మదురో నిర్బంధం అంటూ ట్రంప్ సంచలన ప్రకటన.
- సార్వభౌమాధికారంపై దాడి అంటూ రష్యా ఘాటైన ఖండన
- 'అగ్రరాజ్య ఉగ్రవాదం'గా అభివర్ణించిన క్యూబా
- ఐక్యరాజ్యసమితి చార్టర్ ఉల్లంఘన అని ఇరాన్ ఆగ్రహం
- అత్యవసర భద్రతా మండలి సమావేశం కోరిన దేశాలు

వెనెజులాపై అమెరికా చేపట్టిన సైనిక చర్య అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలో శనివారం చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడికి పాల్పడిందని, ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా అదుపులోకి తీసుకుని దేశం నుంచి తరలించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ప్రకటించడం సంచలనంగా మారింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే పలు

# వెనెజులాపై అమెరికా దాడి

దేశాలు తీవ్రంగా స్పందించాయి. ముఖ్యంగా రష్యా, ఇరాన్, క్యూబా దేశాలు అమెరికా చర్యను తీవ్ర పదజాలంతో ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారంపై, ప్రాదేశిక సమగ్రతపై బహిరంగ దాడి అని అవి అభివర్ణించాయి.అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమని రష్యా విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇలాంటి దాడులకు ఏ విధమైన న్యాయసమ్మత కారణాలు చెప్పినా అవి నిలకడలేనివేనని స్పష్టం చేసింది. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం, రాజకీయ ఆధిపత్య ధోరణుల కారణంగానే అమెరికా ఈ చర్యకు పాల్పడిందని రష్యా ఆరోపించింది. లాటిన్ అమెరికా ప్రాంతం శాంతి క్షేత్రంగా ఉండాలని, అక్కడి దేశాలు తమ భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు కలిగి ఉండాలని రష్యా స్పష్టం చేసింది. వెనెజులా ప్రజలకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, వారి సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజానిదేనని రష్యా ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వెనెజులా అభ్యర్థన మేరకు తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని రష్యా డిమాండ్ చేసింది. క్యూబా కూడా అమెరికా దాడిపై ఘాటుగా స్పందించింది. క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్–కెనెల్ ఈ దాడిని "నేరపూరిత చర్య"గా అభివర్ణించారు. ఇది వెనెజులా ప్రజలపై జరుగుతున్న అగ్రరాజ్య ఉగ్రవాదమని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా ఎన్నాళ్లుగానో కొనసాగిస్తున్న జోక్య ధోరణికి ఇది మరో ఉదాహరణ అని క్యూబా విమర్శించింది. వెనెజులా ధైర్యవంతులైన ప్రజలు ఈ దాడిని ఎదుర్కొనే శక్తి కలిగి ఉన్నారని, క్యూబా ప్రభుత్వం వారి పక్షానే నిలుస్తుందని డియాజ్–కెనెల్ స్పష్టం చేశారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కిన పిరికిపంద చర్య అని వ్యాఖ్యానించారు.

# జలాలపై చర్చ.. గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కృష్ణా జలాలు, పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టులపై సుదీర్ఘంగా వివరిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గణాంకాలు, జీవోలు, ట్రైబ్యునల్ అంశాలు, కేంద్ర ప్రభుత్వ పాత్ర వంటి అంశాలను మంత్రి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ త్వరలో తీర్పు వెలువరించే అవకాశాలపై ఆయన ప్రస్తావించారు. ఇంత కీలక అంశాలపై చర్చ జరుగుతుండగా, సభలో కొందరు బీజేపీ ఎమ్మెల్యేలు నిద్రలోకి జారడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చర్చలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టారు. కృష్ణా జలాల విషయంలో గత పాలనలో జరిగిన తప్పిదాలను వివరించడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టును చట్టబద్ధంగా, దశలవారీగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం నుంచి తీసుకోవాల్సిన అనుమతులు, ట్రైబ్యునల్ తీర్పుల ప్రాధాన్యం వంటి అంశాలను కూడా ఆయన వివరించారు. ఈ సందర్భంగా కేంద్రం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టమైన సూచనలు చేశారు. అయితే ఇలాంటి కీలక చర్చ జరుగుతున్న సమయంలో ప్రభుత్వ వాదనలను విని, వాటిపై తమ అభిప్రాయాలు, విమర్శలు వ్యక్తం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలదేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా బీజేపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రయోజనాలపై గట్టిగా మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. అలాంటి సమయంలో సభలో నిద్రపోవడం ప్రజా సమస్యలపై వారి చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. "రాష్ట్రానికి నీటి హక్కులు, రైతుల భవిష్యత్తు వంటి అంశాలపై చర్చ జరుగుతుంటే బీజేపీ ఎమ్మెల్యేలకు నిద్ర వస్తోంది. ఇది వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం" అని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఆరోపణలకు సమాధానం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని, కానీ బీజేపీ నుంచి సరైన స్పందన లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని అంటున్నారు. మొత్తం మీద కృష్ణా జలాలు, పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టు వంటి కీలక అంశాలపై జరుగుతున్న అసెంబ్లీ చర్చలో బీజేపీ ఎమ్మెల్యేల నిద్ర దృశ్యాలు రాజకీయంగా పెద్ద దుమారానికి దారి తీసాయి. రాష్ట్ర ప్రయోజనాలపై చర్చ జరిగే వేళ ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది

## తెలంగాణ నీళ్ల హక్కులపై పదేళ్ల మోసం

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నది జలాలు, పాలమూరు%–%రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలు, గణాంకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను తీవ్రంగా ఎండగట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి లక్షా 83 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినా, కృష్ణా బేసిన్‌లో ఒక్క పూర్తి ప్రాజెక్టును కూడా రాష్ట్రానికి అందించలేకపోయారని ఆయన ఆరోపించారు. ఈ అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని, కానీ రైతులకు అవసరమైన నీటి భద్రతను మాత్రం కల్పించలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రజల పట్ల జలద్రోహం చేశారని, వారి పాలన చరిత్రలో జలవనరుల విషయంలో ఇది మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలను సరిదిద్దే బాధ్యత ఇప్పుడు తమ ప్రభుత్వంపై ఉందని, ఆ బాధ్యతను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామని ఉత్తమ్ స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇది రైతుల కష్టం, ప్రభుత్వ సమర్థ నిర్వహణకు నిదర్శనమని ఆయన తెలిపారు. నీటి వనరులపై భయాందోళన సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే బీఆర్ఎస్ ప్రయత్నాలు విఫలమవుతాయని స్పష్టం చేశారు. పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, మొత్తం 90 టీఎంసీల నీటితోనే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. ఇందులో మైనర్ ఇరిగేషన్ సేవింగ్స్ ద్వారా 45 టీఎంసీలు, గోదావరి జలాల డైవర్షన్ ద్వారా మరో 45 టీఎంసీలు వినియోగించనున్నామని తెలిపారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వమే గతంలో జారీ చేసిన జీవో ప్రకారమేనని, 2022లో అప్పటి ప్రభుత్వమే ఈ విధానాన్ని అంగీకరించిందని గుర్తుచేశారు. అయినా ఇప్పుడు అదే అంశాన్ని వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 2014 నుంచి 2023 మధ్యకాలంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సుమారు 1200 టీఎంసీల కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోయిందని ఉత్తమ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

# బీఆర్ఎస్ అబద్ధాపు ప్రచారాలను తిప్పికొట్టండి



ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం కాదని, తెలంగాణ రైతాంగంపై జరిగిన జలద్రోహమని ఆయన వ్యాఖ్యానించారు. పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టును అర్థాంతరంగా వదిలేసి, కాళేశ్వరంపై మోజుతో ప్రాంతాన్ని ఎడారిగా మార్చే పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ఇప్పుడు అదే బీఆర్ఎస్ ప్రాజెక్టు పూర్తయ్యిందని, నీళ్లు వచ్చేస్తున్నాయని అబద్ధాలు ప్రచారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు%–%రంగారెడ్డి ప్రాజెక్టుపై కేంద్ర జల సంఘం ఇచ్చిన తాజా సమాధానాన్ని కూడా బీఆర్ఎస్ వక్రీకరిస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. కృష్ణా ట్రైబ్యునల్%–%2 తీర్పు వచ్చిన తర్వాతే డీపీఆర్‌ను పరిశీలిస్తామని సీడబ్ల్యూసీ చెప్పిన విషయాన్ని దాచిపెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును ఆపేస్తోందన్న తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. వాస్తవానికి ఇది చట్టపరమైన పరిమితి అని, కేంద్ర నిబంధనలను ఉల్లంఘించి ఒక్క అడుగు కూడా వేయలేమన్న నిజాన్ని ప్రజలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. 90 టీఎంసీలతో చేపట్టిన పాలమూరు%–%రంగారెడ్డి పథకంలో 45 టీఎంసీలు గోదావరి నుంచి, మరో 45 టీఎంసీలు చిన్న నీటి వనరుల్లో ఆదా అయిన నీటిగా ప్రతిపాదించామని సీఎం గుర్తుచేశారు. గోదావరి నుంచి కృష్ణాలోకి మళ్లించే నీటి అంశం ట్రైబ్యునల్‌లో ఉన్నప్పటికీ, ఈ లోగా తాగు, సాగునీటి అవసరాలకు కనీస ప్రయోజనాలు అందించాలనే ఉద్దేశంతోనే మొదటి దశలో చిన్న నీటి వనరుల నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావించిందన్నారు. అయితే ఈ అంశాన్ని కూడా బీఆర్ఎస్ కావాలని వక్రీకరిస్తోందని విమర్శించారు. గోదావరి నుంచి కృష్ణాలోకి పోలవరం ద్వారా మళ్లించే 80 టీఎంసీల నీటిలో 45 టీఎంసీలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాలూ వాటా కోరుతున్నా, ఇప్పటివరకు కృష్ణా ట్రైబ్యునల్%–%2 తుది అవార్డు ఇవ్వలేదని, ఈ పరిస్థితిలో ఏ రాష్ట్రం కూడా ఏకపక్షంగా ఆ నీటిని వాడుకునే హక్కు లేదన్నారు. ఈ సత్యాన్ని దాచిపెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని వదులుకుంటోందన్నట్టు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కృష్ణా ట్రైబ్యునల్%–%1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలపై, అలాగే అదనపు కేటాయింపులపై ట్రైబ్యునల్‌లోనే తేల్చాల్సిన అవసరం ఉందని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ స్పష్టం చేసిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పాలమూరు%–%రంగారెడ్డి డీపీఆర్‌పై తక్షణమే ఆమోదం రాకపోవడం సహజమేనని, దీనిని కాంగ్రెస్ వైఫల్యంగా చిత్రీకరించడం రాజకీయ దురుద్దేశమేనన్నారు. అయితే ప్రజల తాగునీటి అవసరాల విషయంలో తమ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడలేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతి మేరకు 7.1 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా పనులు కొనసాగుతాయని చెప్పారు. "ప్రజలకు నీరు ఇవ్వడమే మా లక్ష్యం%ౌ% రాజకీయ లాభం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

# కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటన

# రూ.35.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు**

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని, స్వామి కృప వల్లే తనకు పునర్జన్మ లభించిందని పేర్కొన్నారు. ఆలయ అధికారులు గతంలో అభివృద్ధి అవసరాలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే తాను సహకారం అందిస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. గిరి ప్రదక్షిణ మార్గాన్ని మరింత సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందని, అవసరమైతే తానే స్వయంగా కరసేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ :**

ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడం, టిటిడి ద్వారా రూ.35.19 కోట్ల నిధులు అందించడం చారిత్రక ఘట్టమని అన్నారు. దీక్ష విరమణకు వచ్చే భక్తులకు వసతి సమస్యలు లేకుండా ఉండేందుకు 96 గదుల సముదాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం తరఫున కూడా మరిన్ని నిధులు కేటాయించి కొండగట్టు ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ :**

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తెచ్చి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు బి. ఆనందసాయి, బి. మహేందర్ రెడ్డి, టిటిడి ఎల్ఏసీ చైర్మన్ ఎన్. శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, ఆలయ ఈవో, జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

చైనాకు వంత పాడుతూ పాకిస్థాన్ చేసిన తాజా వ్యాఖ్యలు ఆపరేషన్ సిందూర్‌పై అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. భారత్%–%పాక్ మధ్య జరిగిన సైనిక ఉద్రిక్తతలను తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందన్న బీజింగ్ వాదనను పాకిస్థాన్ అధికారికంగా సమర్థించడమే దీనికి కారణం. శాంతి స్థాపన కోసం చైనా దౌత్యం పనిచేసిందని పాక్ బహిరంగంగా చెప్పడం గమనార్హంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య చెలరేగిన ఉద్రిక్తతలను తగ్గించడంలో తాము కీలకంగా వ్యవహరించామని చైనా ఇప్పటికే పేర్కొనగా, తాజాగా ఆ వాదనకు పాక్ మద్దతు పలికింది. పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తాహిర్ అంద్రాబి శనివారం మాట్లాడుతూ, భారత్%–%పాక్ ఘర్షణలు జరుగుతున్న సమయంలో చైనా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరిపిందని వెల్లడించారు. ముఖ్యంగా మే 6 నుంచి మే 10 వరకు చైనా తమతో టచ్‌లో ఉందని, ఘర్షణలకు ముందు, ఆ తరువాత కూడా భారత్‌తో చైనా సంప్రదింపులు జరిపి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలన్నీ కలిపి చూస్తే, చాలా సానుకూల వాతావరణంలో ఉద్రిక్తతలు తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కాపాడేందుకు చైనా దౌత్యం దోహదపడిందన్న చైనా వాదన పూర్తిగా సరైనదేనని తాహిర్ స్పష్టం చేయడం విశేషం. ఈ వ్యాఖ్యలకు నేపథ్యంగా మంగళవారం బీజింగ్‌లో జరిగిన ఒక సింపోజియం ఉంది. ఆ సమావేశంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2025లో చైనా మధ్యవర్తిత్వం వహించిన అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల జాబితాలో భారత్%–%పాక్ ఘర్షణ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో అనుమానాలకు దారితీయగా, ఇప్పుడు పాకిస్థాన్ అదే నిజమని బహిరంగంగా ఒప్పుకోవడం ద్వారా చైనాకు వంత పాడినట్లయ్యింది. అయితే ఈ అంశంపై భారత్ వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంది. గతేడాది మే నెలలో పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణను ఇరుదేశాల సైన్యాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ద్వారానే పరిష్కరించుకున్నామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది.

# మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం

అధికారులు వెల్లడించారు. శనివారం చోటుచేసుకున్న ఈ ప్రకంపనలతో మెక్సికోలోని పలు ప్రాంతాలు ఒక్కసారిగా వణికిపోయాయి. భూకంపం రావడంతో ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో ఉన్న ప్రజలు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూకంప కేంద్రం మెక్సికో గెరెరో రాష్ట్రంలోని అకాపుల్కో సమీపంలో గుర్తించారు. భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలు గెరెరో రాష్ట్రంతో పాటు దక్షిణ, మధ్య మెక్సికో ప్రాంతాలపై కూడా ప్రభావం చూపినట్లు సమాచారం. ముఖ్యంగా అకాపుల్కో, మెక్సికో సిటీ పరిసర ప్రాంతాల్లో భూకంప తీవ్రత ఎక్కువగా అనుభవించారని స్థానికులు చెబుతున్నారు. తీవ్ర ప్రకంపనల కారణంగా పలుచోట్ల భవనాల్లో స్వల్ప పగుళ్లు ఏర్పడ్డాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కొన్ని పాత భవనాలు కొద్దిగా దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం అందగా, మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే పూర్తి స్థాయి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను ఇంకా అంచనా వేస్తున్నామని అధికారులు వెల్లడించారు. భూకంపం అనంతరం విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిచిపోయాయని సమాచారం. భూకంపం సంభవించిన వెంటనే మెక్సికో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం, అగ్నిమాపక దళాలు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉన్నారా అనే కోణంలో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నారు. ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో నూతన సంవత్సరం సందర్భంగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సమయంలోనే భూకంపం రావడం కలకలం రేపింది. ప్రకంపనలతో హెచ్చరిక సైరన్లు మోగడంతో ప్రెస్‌మీట్‌ను తక్షణమే నిలిపివేశారు. భద్రతా సిబ్బంది అధ్యక్షురాలితో పాటు జర్నలిస్టులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొద్దిసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణగడంతో సమావేశాన్ని మళ్లీ కొనసాగించారు. మెక్సికో భూకంపాలకు అత్యంత సున్నిత ప్రాంతంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశం. గతంలో 1985, 2017 సంవత్సరాల్లో వచ్చిన భారీ భూకంపాలు వేలాది మంది ప్రాణాలు తీసి, అపార ఆస్తి నష్టం కలిగించాయి. ఈసారి భూకంప తీవ్రత తక్కువగా ఉండడంతో ప్రాణ నష్టం పరిమితంగా ఉన్నప్పటికీ, ఆస్తి నష్టం మాత్రం గణనీయంగా జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలో ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. సుధీర్ రెడ్డి పట్టుబడ్డాడు. నానక్‌రామ్‌గూడలో కొందరు డ్రగ్స్ తీసుకుంటున్నట్టు ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సమాచారం వచ్చింది. వెంటనే అప్రమత్తమై సంయుక్త ఆపరేషన్ నిర్వహించి.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్ రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా.. పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్ రెడ్డిని అరెస్టు చేసి.. డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన్ను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**ఘనంగా రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75 వసంతాల వేడుకలు**




రామచంద్రాపురం, 3 జనవరి (వాయిస్ టుడే) : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య బోధన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అతి త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సైతం ఏర్పాటు కాబోతుందని తెలిపారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి చదువుకున్న పాఠశాలకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. మాదకద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గోదావరి అంజిరెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫెస్టివల్ సీజన్ 2 లైఫ్ స్టైల్ ఫ్యాషన్స్ కార్యక్రమం.!

**ప్రారంభించిన మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,**



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 03 : జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి ప్రాంతంలో గల ఎం.కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్ నందు పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి ఆధ్వర్యంలో వీ4 ఈవెంట్స్ వారు నిర్వహించిన ఫెస్టివల్ సీజన్ -2 లైఫ్ స్టైల్ & ఫ్యాషన్స్ కార్యక్రమం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, షాపింగ్‌ను ఒకే వేదికపై అందిస్తూ ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు స్థానిక వ్యాపారాలకు, మహిళలకు ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, వివిధ రకాల ఫ్యాషన్ స్టాల్స్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు, హ్యాండ్‌మేడ్ ఐటమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని జనవరి 3, 4 రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని షాపింగ్ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, బాలరాజు, యాసరం శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, సతీష్ గౌడ్, జగన్ రెడ్డి, వరికల్ శ్రీనివాస్, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్, బత్తుల కిరణ్, పాశం నరేందర్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## శబరి మాలకి బయలుదేరిన స్వాములు



జూబ్లీహిల్స్ 3 జనవరి (వాయిస్ టుడే): బోరబండ సైడ్ 2 లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వాములు షబరి మాల బయలుదేరారు. అయ్యప్ప ఆలయ 24 వ ఇరుముడి షబరి యాత్ర. . అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్..కిరణ్ గౌడ్.. గవర్దన్ గౌడ్ షబరి యాత్ర కు బయలుదేరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు వారికి సన్మానం చేసి పూజలు నిర్వహించారు.. పాల్గొన్న వార్లు శ్రీ హరి హర దేవస్థానం తరపున మాజీ కార్పొరేటర్ వనజ లక్ష్మణ్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు.. విజయ్ కుమార్.. గోపాల కృష్ణ ప్రవీణ్ పూజారి కాశిరావు బాలకృష్ణ పాల్గున్నారు.




## సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ఎన్ ఎస్ ఎస్ యు ఎన్ ఐ టి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా సావిత్రిబాయి పూలే జయంతిని ప్రకటించడం చాలా గొప్ప విషయమని అలాగే విద్యార్థులు అందరూ కూడా సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకోవాలని ఉన్నత విద్య అభ్యసించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని సమాజంలో తనకు ఎదురైన విపత్కర పరిస్థితులను నిలదొక్కుకొని మహిళల విద్య కోసం చేసిన కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రో గ్రామ్ ఆఫీసర్ రాంబాబు సార్ మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు ఇతర నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

**ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు.**

**స్త్రీల విద్యాభివృద్ధికోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.**

**స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి మరియు గొప్ప రచయిత్రి.**

**ఘనంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద వేడుకలు.**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 03 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. శనివారం నాడు బోడుప్పల్ సర్కిల్ , పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాతృ మూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది. 1831 జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపడటం కొందరికి నచ్చకపోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం,అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధికోసం పని చేసారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874 లో ఒక వితంతువు బిడ్డని పూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు. ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు. 1873 లో "సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం" పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు, కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసారు. 1890 లో భర్త జ్యోతి రావు పూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు. 1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. వేల మందికి భోజనాలు పెట్టారు. 1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్దత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్ ,క్రిష్ణ, సాయి ,రాజు, శృతి, జ్యోతి, ప్రమీల, సుజాత, వెంకట్, రాము,తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 03 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల విహారిక కాలనీ లో నివసించే కడారి యాదగిరి కి ఇద్దరు కొడుకులు, తన చిన్న కొడుకు అయినా కడారి సురేష్ వయసు 32 సంవత్సరాలు తేదీ 11.12.2025 నాడు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయంపై తండ్రి కడారి యాదగిరి మేడిపల్లి పిఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగిందని, మీకు ఈ ఫోటోలో వ్యక్తి ఎక్కడైనా కనిపించినచో మేడిపల్లి పిఎస్ వారికి సమాచారం ఇవ్వగలరని సీఐ. ఆర్. గోవింద రెడ్డి తెలిపారు.

## మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణి

**ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**

**ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రజాప్రభుత్వం: నీలం మధు ముదిరాజ్..**

**చిట్కుల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..**




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## రసాయన శాస్త్రంలో శ్రీధర్ రెడ్డికి పీహెచ్.డీ.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీధర్ రెడ్డి తుమ్మల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'శక్తివంతమైన క్యాన్సర్ నిరోధక కారకాలుగా పనిచేసే ట్రయాజోల్స్, టెట్రాజోల్స్, పైరజోల్స్ తో సహా అజోల్ హైబ్రిడ్ ల కోసం ఒక కొత్త సంశ్లేషణ పద్ధతి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి పరిశోధన నూతన అజోల్ ఆధారిత హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ, సంభావ్య క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా వాటి మూల్యాంకనంపై దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. బహుళ మానవ క్యాన్సర్ కణ తంతువులలో ప్రామాణిక రిఫరెన్స్ ఔషధాలతో పోలిస్తే అనేక సంశ్లేషణ సమ్మేళనాలు అత్యుత్తమ ఇన్ విట్రో యాంటీ క్యాన్సర్ కార్యాచరణను ప్రదర్శించినట్టు తెలిపారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్ సిలికో ADMET అధ్యయనాలు వాటి బలమైన బైండింగ్ అనుబంధం, ఔషధ పోలిక, చికిత్సా సామర్థ్యాన్ని మరింత నిర్ధారించినట్టు వివరించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పటాన్చెరు వేదికగా జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

**ఏర్పాట్లను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**హాజరుకాన్న వివిధ రాష్ట్రాల క్రీడాకారులు**



పటాన్చెరు: పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు సర్వం సిద్ధం చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నేటి తరం యువతను ప్రోత్సహించేలా ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారి జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): నూతన సంవత్సర సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మైనారిటీ నాయకులు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్లసంవత్సర శుభాకాంక్షలు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ వారం అన్నదానం

శేరిలింగంపల్లి, జనవరి 3 (వాయిస్ టుడే): హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3050 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమాని రేణెంగి రవి తిరుపతి నుండి విచ్చేసి అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు ఘాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వి. విష్ణు, మారం ప్రసాద్, మీసాల పీటర్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్లా పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కలిశారు. శనివారం పరమేశ్వర్‌రెడ్డి కమిషనర్ కర్ణన్‌ను కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం అందచేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను సైతం పూర్తి చేసేందుకు కూడా కావాల్సిన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.



## ఉప్పల్ మున్నూరు కాపు..మోటాటి రెడ్డి శ్మశాన వాటిక నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ప్రాంతంలోని మున్నూరు కాపు %ఠ% మోటాటి రెడ్డి శ్మశాన వాటిక నిర్వహణకు సంబంధించి నూతన కమిటీని శనివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, పరస్పర అవగాహనతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.మున్నూరు కాపు %ఠ% మోటాటి రెడ్డి శ్మశాన వాటిక నూతన కమిటీలో కింది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా మేకల హనుమంత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా నాయబు వెంకటేష్, చుక్క చంద్రమోహన్,మేకల దయాసాగర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా గిరి రామకృష్ణ,ట్రెజరర్ గా గోనె ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా వై.ప్రభాకర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్,గౌరవ సలహాదారులు,కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈసమావేశానికి హాజరైన ఇరు వర్గాల సభ్యులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు. శ్మశాన వాటిక అభివృద్ధి, నిర్వహణను బాధ్యతతో, పారదర్శకంగా, సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నూతన కమిటీ ప్రజల సహకారంతో సేవాభావంతో పనిచేస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మోటాటి రెడ్డి, మున్నూరు కాపు కుల సోదరులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లాపూర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన ప్లంబర్

### భర్తను కడతేర్చిన కట్టుకున్న భార్య..

నాచారం (వాయిస్ టుడే):నాచారం మల్లాపూర్ లో అనుమానాస్పదంగా మృతి చెందిన ప్లంబర్ ను కట్టుకున్న భార్య కడతేర్చింది. కలకాలం భర్తతో కలిసి ఉండవలసిన భార్య.. భర్త పాలిట కాల యముడిగా మారింది. స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం ఒడిస్సాకు చెందిన నారాయణ బెహరా (35) వృత్తి రీత్యా ప్లంబర్. గత ఏడాది క్రితం మల్లాపూర్ మీర్పేట్ శాంతి నగర్ లో భార్య బంధిత బెహరా (27) తో, కుమార్తె (6) తో కలిసి ఉంటున్నారు. మృతుడు నారాయణ తరచూగా మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్లంబర్ గా పనిచేసే బీహార్ కు చెందిన విద్యాసాగర్ మద్యం సేవించి గురువారం రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చాడు. భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణలో భార్య బంధిత బెహరా భర్త తలపై బలంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. విద్యాసాగర్, బంధిత ఇద్దరు కలిసి నారాయణ చంపారు. నారాయణను తామే చంపేయమని ఇద్దరూ ఒప్పుకోవడంతో ఇద్దరిని కస్టడీకి తీసుకొని రిమాండ్ తరలించారు వీరిద్దరి అక్రమ సంబంధమే నారాయణ హత్యకు దారి తీసింది.




## పిల్లల చిరునవ్వులతో నూతన సంవత్సరానికి స్వాగతం

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ (గాయత్రి నగర్) లోని నియో స్కాలర్స్ ప్లే స్కూల్ లో, స్కూల్ ప్రిన్సిపల్ చక్రి,నాగదీప్ గౌడ్ మరియు తేజ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి ప్రతి విద్యార్థి ఫోటోతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి విద్యార్థికి అందజేసి విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి సుమేర్ సింగ్ సంజీవరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



## భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రి భాయ్ పులే 195వ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రి భాయ్ పులే 195వ జయంతిని పురస్కరించుకొని టీజీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం %-% జీడిమెట్ల డిపో ఆధ్వర్యంలో డిపో ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మరియు పోలే శ్రీకాంత్ విచ్చేసి, సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ, మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం అనే ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మదర్, రీజనల్ సెక్రెటరీ మాచిని కృష్ణ, డిపో అధ్యక్షులు కోల రాజు, సెక్రెటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మహిళా నాయకులు గీతా, కవిత, ఉమాదేవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ లోని కార్యాలయంలో బౌరంపేట్ ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు అర్కల జీతయ్య, సగ్గరి భీమ్ రెడ్డి, దప్పు కిష్టయ్య, సత్తిరెడ్డి, ఇంద్రసేన రెడ్డి, మహిపాల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగుసూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు. సావిత్రీబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు జీడిమెట్ల డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున డిపో ముందు పూలే సావిత్రి భాయ్ విగ్రహం వద్ద అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకు పోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొంగుసూరి కిషోర్ రెడ్డి జీడిమెట్ల డిపో అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ రీజనల్ సెక్రెటరీ మాచిని క్రిష్ణ, డిపో అధ్యక్షులు కోలా రాజు, సెక్రెటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మహిళా నాయకులు గీతా, కవిత, ఉమాదేవి, రాజేశ్వరి ఇంకా ఇతర నాయకులు పాల్గొన్నారు..




## ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఘనంగా సావిత్రీబాయి పూలే 195వ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం డివిజన్, చిత్తారమ్మ దేవి నగర్ నందు కల ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మరియు డైరెక్టర్ సాంబిరెడ్డి పున్నారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 195వ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపు%శీ%దుకుని గత ఏదాది నుండి ఈ వేడుకలు ప్రతి పాఠశాల నందు ఘనం గా నిర్వహించబడుచున్నాయి అని చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని తెలియచేసి ప్రతి మహిళ ఉపాధ్యాయురాలను వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భ%శీ%ను పురస్కరించుకుని పాఠశాల లో ఉన్న మహిళ ఉత్తమ ఉపాధ్యాయురాళ్ళను ఘనం గా సత్కరించి వారి విశిష్ట సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అకడమిక్ డైరెక్టర్ చైతన్య పున్నారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి విల్సన్, ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## గిరివర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ జనవరి 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి బిజెపి నాయకులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, రావుల పృథ్వి, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్, డాక్టర్ ఎం.ఆర్.ఎస్ రాజు, బాబు చౌదరి, సత్యనారాయణ , అంజి, అశోక్, కౌశిక్,మురళీకృష్ణ, శంకర్ నాయుడు, మహేందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## కొండగట్టులో రూ.35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం గదులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కూకట్ పల్లి, జనవరి 3(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయంలో టీటీడీ కేటాయించిన రూ.35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలకు శనివారం శంకుస్థాపనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెలిప్యాడ్ వద్ద వెళ్లి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం నుండి పలువురు పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు.

# శూద్ర అతి శూద్రుల సరస్వతి సావిత్రి భాయి

## సుద్దాల అశోక్ తేజ...




సికింద్రాబాద్, జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): మనుస్మృతి చీకట్లు అగ్రవర్ణాల అధిపత్యం శూద్రులు పై కొనసాగుతున్న తరుణం లో చదువు వెలుగులు అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టి పి ఎస్ కే) ఆధ్వర్యంలో 195 సావిత్రిబాయి పూలే జయంతి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరై ప్రసంగించారు. అక్షరాలను నేర్పి ప్రజలను ఆయుధాలుగా మలిచిన మాతృ మూర్తి సావిత్రిబాయి పూలే అని, మహిళలకు జ్ఞానాన్ని పంచి సుజ్ఞానిగా నిలిచిన తల్లి సావిత్రిబాయి అని కొనియాడారు. ఎవడు అధికుడు ఎవడు అధముడు ఎవడు చేసిన ధర్మం ఇది అంటూ.. బహుజనులను కూడదీసి భారతీయులను ఒకటి చేసిన, అతి శూద్రుల సరస్వతి సావిత్రిబాయి అని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి రాములు మాట్లాడుతూ ఏ దేవుడు కరుణా కిరణాలు ప్రసరించకపోతే..సావిత్రిబాయి తల్లి అక్షర జ్ఞానం అందించి, వెన్నుముక ను సవరించి నిటారుగా నిలబెట్టిన చదువుల తల్లి సావిత్రిబాయి అని అన్నారు. చదువుకునే హక్కు లేదు ఒక వర్గం మరో వర్గానికి జ్ఞానాన్ని దూరం చేసింది, అన్ని రకాల దోపిడి గురిచేస్తోంది రెండువేల సంవత్సరాలుగా నిరాఘాటకంగా దోపిడీకి గురవుతుంటే చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని, కుటుంబం మారాలంటే స్త్రీల చదువుకోవాలి అంటూ.. 1848లో మొట్టమొదటి పాఠశాలన్ని ప్రారంభించింది సావిత్రిబాయి అని అన్నారు.

తొలి మహిళా టీచర్ గా మొదట పడ్డ కష్టాలు అన్ని ఇన్ని కావని, ఆమె పై అగ్రవర్ణాల వారు పేడ నీళ్లు చల్లారనీ, తిట్టారనీ, చంపుతామని బెదిరించారనీ అయినా బెదరకుండా 36 పాఠశాలలను స్థాపించి దేశంలోనే మహిళా అభ్యున్నతికి కృషి చేసిన తొలి మహిళ సావిత్రిబాయి అని అన్నారు. ఈనాడు భారత రాజ్యాంగం అందరికీ చదువు హక్కు కల్పించిందంటే అది సావిత్రిబాయి ఆచరణే సావిత్రిబాయి చేసినా పోరాటం అని అన్నారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువు, జ్ఞానం ఈ దేశ ప్రజల మెదళ్ళలో మిగిలినంతకాలం సావిత్రిబాయి త్యాగాని కి ఈ దేశం రుణపడి ఉంటుందని అన్నారు. సావిత్రి భాయి పూలే ఆశయాలను సాధిస్తాం అంటూ.. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుంటాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం బుచ్చిరెడ్డి,సోమయ్య నుయోక్రసర్ కే ఇందిరా రజిత తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే సేవలు అనన్యసాధారణం
## బండారు దత్తాత్రేయ

సికింద్రాబాద్, జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళల విద్య, సామాజిక సంస్కరణల కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అనన్యసాధారణమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ మేరకు రామ్ నగర్ లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యకు ఆమె చేసిన కృషి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని, సమాజంలో సమానత్వం, విద్య ద్వారా మార్పు సాధ్యమని నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులు, కార్యకర్తలు సావిత్రిబాయి పూలే కి ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఆమె ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు వై. అమృత, పవని వినయ్ కుమార్, సుప్రియ నవీన్ గౌడ్, కన్నె ఉమా రమేష్ యాదవ్, కొంతం దీపిక నరేష్, కెతినేని సరళ, రవి చారి, జిహెచ్ఎంసీ మాజీ మేయర్ బండా కార్తిక చంద్రమ్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి. ఆనంద్ గౌడ్, ఇతర ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్వేష్ మీద దేశం ద్రోహం
## కేసు నమోదు చేయాలి: రాజు నేత




సికింద్రాబాద్ జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): హిందూ దేవతలను కించపరిచేలా, హిందూ దేవాలయాలను కూలగొట్టాలని హిందూ మతాన్ని నాశనం చేయాలని మాట్లాడిన యూట్యూబర్ నా అన్వేషణ అవినాష్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో తెలంగాణ ఉద్యమకారుడు బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు నేత మాట్లాడుతూ ఇలాంటి దేశ ద్రోహులు 100 కోట్ల మందికి పైగా ఉన్న హిందువుల మనోభావాలను కించపరిచేలా, రెచ్చగొట్టేలా హిందువులంతా దొంగలని, హిందువులు రేపిస్టులని మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నాడని, విదేశాలలో ఉంటూ మన దేశ గడ్డ మీద పుట్టి పెరిగి మన దేశపు సొమ్ము తింటూ అబద్దాలను ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కచ్చితంగా తగిన రీతిలో సమాధానం ఉంటుందని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగంటి రాజు నేత, హైకోర్టు అడ్వకేట్ రాము, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ, బొమ్మరాసపల్లి సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ, వెంకటయ్య, జగన్ చారి తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన
## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి



నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రను మాజీ ఛైర్మన్ వాసుదేవరెడ్డి,ఆయన ముఖ్య అనుచరులు మందల విద్యాసాగర్ రెడ్డి,పినగాని నర్సయ్య,బొనగాని రమేష్,రాజోజు రాము తదితరులు శనివారం మధ్యాహ్నం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన
## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తదితర నాయకులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను శనివారం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆయన అనుచరులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ వెంట రవిచంద్రను కలిసిన వారిలో ఎల్.ఎన్.రెడ్డి,గోదె పర్వతాలు యాదవ్, కేశవులు గౌడ్,వెంకట్రాములు గౌడ్,గోరటి జంగయ్య యాదవ్,వరికుప్పల ఆంజనేయులు, వరికుప్పల యాదయ్య, శివరామకృష్ణ,పిప్పల వెంకటేష్ తదితర నాయకులు ఉన్నారు.



## టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు

కూకట్‌పల్లి, జనవరి3(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తూము వేణు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ బ్లాక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల కోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని తూము వేణు కు సూచించారు. ఈ కార్యక్రమంలో తూము కొండలు, సురేష్, జగదీష్ పాల్గొని మహేష్ కుమార్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## అంబేద్కర్ నగర్ అమరజ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పులె వేడుకలు

కూకట్ పల్లి, జనవరి 3(వాయిస్ టుడే): మూసాపేట్ గూడ్ షెడ్ లోని అంబేద్కర్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పాతపల్లి శివ శంకర్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పులె 195వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సదువుల తల్లీ సావిత్రి భాయి పూలె కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రంలో బొమ్మర్తి రాజానర్సింహా, జెల్ల గ్యానం, జెల్ల సురేష్, పెరుమాండ్ల నర్సింగ్,, పాతపల్లి జయంత్, ధముల స్వర్తిక్, పాతపల్లి నిఖిల్, పాతపల్లి హేమంత్ పాల్గొన్నారు.



## టీపిసిసి అధ్యక్షులు
## మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 03: టీ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క ను నూతన శనివారం అంబర్ పేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ నేత పాల్గొన్నారు.



## విద్యార్థుల విశ్వాసం కోల్పోయిన రేవంత్ సర్కార్

### తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ

హైదరాబాద్, జనవరి 03: విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ ఆరోపించారు. శనివారం కాచిగూడలో విద్యార్థులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిఏటా 12.80లక్షలకు పైగా విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఈ విద్యాసంవత్సరం కేవలం 7.45 లక్షల మంది వరకు మాత్రమే స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం స్కాలర్షిప్స్ మంజూరు చేయకపోవడం, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారం పడుతుండటంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా కల్పిస్తూ స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి నెలాఖరువరకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే గ్రేస్ మార్కులు వేస్తాం. హాల్ టికెట్స్ ఇస్తాం, లేనిపక్షంలో సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి వల్ల ఫీజులు కట్టలేక చదువును మధ్యలోనే పేద విద్యార్థులు మానుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్స్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రణీత, స్నేహ, అవంతి, ప్రియాంక, సింధు, వైష్ణవి, గీత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 03ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

## డప్పు మల్లికార్జున్ మాదిగ...

### ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సికింద్రాబాద్, జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని, జనవరి 03 ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలనీ ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం పార్సిగుట్టలో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని వారి జన్మదినమైన జనవరి 3ను భారత ప్రభుత్వం తక్షణమే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యావ్యాప్తి కోసం, సమాజ అభ్యున్నతి కోసం,మహిళల కోసం,మానవ హక్కులు కోసం సావిత్రి భాయి పూలే చేసిన త్యాగం,నడిపిన పోరాటం చారిత్రాత్మకమైనదని అన్నారు. సామాజిక అసమానతల నిర్మూలనకై పోరు నడిపిన సామాజిక వైతాళికురాలు అని, తన భర్త స్థాపించిన సత్యశోధక సమాజాన్ని ముందుకు నడుపుతూ సమాజంలో ఉన్న మూడ దురాచారాల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత అని కొనియాడారు. సావిత్రి భాయి పూలే జయంతి, వర్ధంతిలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తామని, వారు కలలుగన్న స్వప్నాన్ని సాకారం చేసేలా, వారి సమాజ అభ్యున్నతికి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్లరుద్రి మాదిగ, బేకి సత్యనారాయణ మాదిగ, ఆనంద్, ప్రభాకర్, గంజి నవీన్, రాజ్ కుమార్ నేత,బొల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన చీన్యాతండా నాయకులు

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చీన్యాతండా నాయకులు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.చీన్యాతండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్,ఉప సర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్, వార్డ్ మెంబర్స్ అజ్మీరా లక్ష్మీ బావుసింగ్,గుగులోత్ బిచ్యా తదితర నాయకులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు ఎంపీ రవిచంద్రను నాయకులు జాటోత్ వెంకన్న,జరుపుల రమేష్,ఇస్లావత్ భంగ్యా,గుగులోత్ రవి,గుగులోత్ రాంజీ,భూక్యా కిషన్,భూక్యా ఈరు తదితరులు కలిసి నూతన సంవత్సరం చెప్పారు.



## ఎంపీ వద్దిరాజు తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి గణపతి హెూమం జరిపించారు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి శనివారం ఉదయం గణపతి హెూమం జరిపించారు,అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు భక్తిప్రపత్తులతో గణపతి హెూమం జరిపించారు.ఆ తర్వాత అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు,ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలలు ధరించిన పలువురు భక్తులు పాల్గొన్నారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు శ్రీవెంకటేశ్వర, ఆంజనేయ స్వాములను దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు వారికి సాదర స్వాగతం పలికి,కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన పోగుల నవీన్

బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకుడు, న్యాయవాది పోగుల నవీన్ పటేల్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను శనివారం మధ్యాహ్నం నవీన్ కలిసి నూతన సంవత్సరం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ కు ఎంపీ వద్దిరాజు తన ఆశీస్సులు అందజేస్తూ,విద్యావంతులైన యువత క్రియాశీల రాజకీయాల్లోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసాల వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నియంత్రణ చర్యలు చేపడుతాను: సర్పంచ్ నల్ల మోహన్

బోయినపల్లి జనవరి 3 వాయిస్ టుడే ప్రతినిధి : బోయినిపల్లి గ్రామంలో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ మోహన్ ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ గ్రామసభ లో తీర్మానం చేశారు, గ్రామంలోని యువత మత్తుపదార్థాలకు బానిసై జీవితలను నాశనం చేసుకుంటున్నారని అధికారులతో కలిసి అరికడుతామని అన్నారు, వీటితో పాటు గ్రామంలో మంచినీటి సమస్య-నాంది ఫౌండేషన్ ప్లాంట్, విధిదీపాలు,బస్టాండ్ దగ్గరలో టాయిలెట్ నిర్మాణం,ఓపెన్ జిమ్-రన్నింగ్ ట్రాక్,డ్రైనేజీ నిర్మాణం, కోతుల బేడుదా నుండి రక్షణ,పారిశుధ్య సక్రమంగా జరిగేలా చూస్తానని గ్రామంలో ఏ సమస్య అయినా పరిష్కారం చేసుకుందామని అన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సెక్రటరీ అనిల్, గ్రామపెద్దలు యువత, ప్రజలు విద్యావేత్తలు పాల్గొన్నారు

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం సిండికేట్

### రజాకర్ వారసుల పార్టీకి కరీంనగర్ అప్పగించడానికి కాంగ్రెస్,బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

### బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



కరీంనగర్,జనవరి 03(వాయిస్ టుడే): త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్,బిఆర్ఎస్, ఎంఐఎంలు ఒకటయ్యాయని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవాలనే ఆలోచనతో ఆ మూడు పార్టీలు లోపాయికారి ఒప్పందాలతో ముందుకు కొనసాగు తున్నాయని, నగరపాలక సంస్థను ఎంఐఎం చేతిలో పెట్టడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రాజకీయాలు చేస్తున్నా యని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు.కొత్తపల్లి బిజెపి ముఖ్య నేతల సమావేశానికి బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కార్పొరేషన్ ఎన్నిక కోసం బీజేపీనేతలు అనుసరించాల్సిన విధానంపై ప్రవీణ్ రావు మార్గం నిర్దేశనం చేశారు.ఆయన మాట్లాడుతూ రజాకర్ వారసుల పార్టీ కాంగ్రెస్,బిఆర్ఎస్ ల అండ చూసుకొని కరీంనగర్ కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని పగటి కలలు కంటుందని ఎద్దేవా చేశారు.దశాబ్ద కాలంగా కరీంనగర్లో ఎంఐఎం కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని,అలాంటి పార్టీ నేడు కరీంనగర్ కార్పొరేషన్ ను కైవసం చేసుకుంటామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కరీంనగర్ పట్టణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని,కాంగ్రెస్, బిఆర్ఎస్,ఎంఐఎంల రాజకీయ డ్రామాలను గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.కరీంనగర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, స్మార్ట్ సిటీతో కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేసిన కృషి కారణంగా వందల కోట్ల నిధులతో కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ లో రామరాజ్య పాలన తెస్తాం. కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## రేకొండలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

### మహిళా లోకానికే ఆదర్శం సావిత్రిబాయి పూలే : తిప్పారపు శ్రీనివాస్

చిగురుమామిడి, జనవరి 3 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో మహిళా విద్య, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద సామాజిక సేవకుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, నిమ్న వర్గాల అభ్యున్నతి, మహిళా సాధికారత, విద్యా విప్లవానికి పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో మహిళలకు విద్య అక్కర్లేదన్న మూఢనమ్మకాలను ఛేదిస్తూ, అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహిళలు చదువుతోనే ఆత్మగౌరవంతో నిలబడగలరన్న భావనను సమాజానికి చాటిన తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె చూపిన మార్గాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విద్యే ఆయుధంగా సామాజిక మార్పు సాధ్యమని ఆమె జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్, రేకొండ ఉప సర్పంచ్ బిల్ల సంతోష్ రెడ్డి, సీఏలు బోయిని కవిత, కొత్తూరి మంజుల, పిరల్ల శైలజ, వార్డు సభ్యులు దుడ్డేల వసంత, జినుకల అజయ్, కాసాని సతీష్, తాటికొండ అభిషేక్ రెడ్డి, గాజపాక ఉమా, బోయిని అనిల్, చెంచల నాగరాజు, కారంపురి వెంకటేశం, పందిపెల్లి తిరుపతి, మైలారపు రవి తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులర్పించారు.



## జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా తాళ్ళపల్లి విజయలక్ష్మి


సైదాపూర్, జనవరి 03: (వాయిస్ టుడే) సైదాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల వేన్కేపల్లి లో పని చేస్తున్న తాళ్లపల్లి విజయలక్ష్మి జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశ్విని తానాజీ వాఖడే చేతులమీదుగా విజయలక్ష్మిని సన్మానించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే తనకు ఆదర్శం అని ఆమే అన్నారు. జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయునిగా ఎంపిక అయినందున మండల విద్యాఅధికారి కట్ట రవీంద్రాచారీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, జయశ్రీ, రామలక్ష్మి , అనిల్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు

### - పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్



హుజురాబాద్ జనవరి 3 (వాయిస్ టుడే): భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా టీచర్లను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్, సందెల్ల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సందానందం,బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్ , ఖాలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయురాలు దేవిక, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోరపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

జమ్మికుంట జనవరి 3 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం కేంద్రంగా కోరపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు పింగిలి చైతన్యా రమేష్ ముదిరాజ్(యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ) మరియు పల్లె కవిత(ఫీల్డ్ అసిస్టెంట్)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే కుల, లింగ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన విధానాన్ని మరియు అనగారిన వర్గాల మహిళల విద్య కోసం మరియు మహిళల విద్య అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విధానాన్ని మరియు మహిళల కోసం భారత దేశంలో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. 1873 సంవత్సరంలో సత్య శోధన సమాజం సంస్థను స్థాపించి సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఆమె పని చేసింది అని కొనియాడారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ , ఉప సర్పంచ్ బక్కతట్ల రాజు , వార్డు సభ్యులు తాళ్లపల్లి లలిత శ్రీనివాస్, నల్లగాష హరీష్, ఏక్ కుమార్, గిరవెన సౌజన్య సతీష్ , పల్లె నిఖిలగౌడ్ , మాజీ సర్పంచ్ రమా రాజయ్య, మహిళా సంఘ సిఏలు గిరవేనా సునీత, తాటి కంటి వినోద, మరియు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేసినారు.



## ఘనంగా వికేఎస్పీ జమ్మికుంట వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారం మహెూత్సవం

జమ్మికుంట జనవరి 3 (వాయిస్ టుడే): జమ్మికుంట వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ కు 2026 సంవత్సరానికి అధ్యక్షులుగా గుండా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలుగా సిరిపురం రాజేష్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, ఎల్లంకి ప్రదీప్,లతోపాటు వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, రివిజన్ చైర్ పర్సన్ రామిడి శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ అధికారులు కె వెంకటేశ్వర్లు, గంప సురేందర్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాస్, యాంసాని రమేష్ బాబు, బళ్ళు రమేష్, పుట్టూరి రమేష్, అయిత రమాదేవి, రావికంటి నీలకంఠం, గుండా కేదారి, అయిత స్వాతి, గార్లతోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వికేఎస్పి క్లబ్ సేవలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# డివిజన్ల పరిధిలోని తుది ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దాలి

## నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్



కరీంనగర్,జనవరి 03(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితా తప్పులు తడకగా ఉందని ఓటరు జాబితాను సవరణ చేయాలని కోరుతూబిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయిని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగర బిఆర్ఎస్ అధ్యక్షులుచల్ల హరిశంకర్ మాట్లాడుతూ ఈ నెల 01వ తరీకున ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించగా,అందులో అనేక లోపాలు మరియు తప్పులు ఉన్నట్లుగా మేము గుర్తించామని,ఈ లోపాల కారణంగా ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థిలో మరియు ప్రజల్లో చాలా గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఒకే ఇంటి నంబర్కు సంబంధించిన అన్ని ఓటర్లు ఒకే చోట నమోదు చేయలని, ప్రస్తుతం ఒకే ఇంటిలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల ఓటర్ వివరాలు వేర్వేరు చోట్ల నమోదు కావడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారూ,ఇతర వార్డులకు చెందిన ఓటర్లు తప్పుగా కొత్త వార్డుల జాబితాలో చేర్చడటం వల్ల అది డీలిమిటేషన్ సరిహద్దులకు విరుద్ధంగా ఉండి, ఓటర్ల సరైన వార్డు గుర్తింపును ఇబ్బంది కలుతుందన్నారు. దీనివల్ల తుది ఓటర్ల జాబితా ఖచ్చితత్వంపై సందేహాలు కూడా కలుగుతున్నాయనీ పేర్కొన్నారు. అత్యంత ముఖ్యంగా జీవో ఏంస్ 144,21-06-2025 న మీరు ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియలో స్పష్టంగా నిర్ణయించిన వార్డు సరిహద్దులు మరియు ఇంటి నంబర్ల ఎక్కడి నుండి ఎక్కడి వరకు అనేది అందులో ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వాటికి సంబందించిన ఓటర్లు ప్రస్తుత ముసాయిదా జాబితాలో కనిపించడంలేదన్నారు.ఇన్ని లోపాలతో ఉన్న ఓటర్ జాబితా ను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.దాంతో పాటు తప్పుగా చేర్చబడిన ఇతర వార్డుల ఓటర్లను తొలగించి, ఇంటి నంబర్లు లేని ఓటర్లను తొలగించి, డీలిమిటేషన్ ప్రక్రియలో నిర్ణయించిన సరిహద్దులు మరియు ఇంటి నంబర్ల ప్రకారం ఓటర్ల జాబితాను సరిదిద్ది, ఖచ్చితమైన మరియు సక్రమమైన తుది ఓటర్ల జాబితాను ప్రచురించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్,ఆయా డివిజన్ ల మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు,టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.




## సమాజం కోసమే జీవించి, మరణించిన వ్యక్తి సావిత్రిబాయి

### సావిత్రిబాయి పూలే 195వ జయంతి.. ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 03 : నగరం లోని కొత్తవాడ బ్యాంకు కాలనీ ఏకశిలా జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ భాగ్యలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అదేవిధంగా సమాజం కోసమే జీవించి సమాజం కోసమే మరణించిన వ్యక్తి సావిత్రిబాయి పూలే మాత్రమే అని ఆమె అన్నారు. అలాంటి సావిత్రిబాయి పూలేను విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భౌతిక లైంగిక అవసరాలకు ఆర్థిక ప్రయోజనాలకు ఒక యంత్రంగా మాత్రమే చూసే పరిస్థితులు ఈనాటి సమాజంలో ఉన్నాయని వాటన్నిటిని నిలదొక్కుకొని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, స్త్రీల జీవన స్థితిగతులు విద్య నేర్చుట ద్వారానే సాధ్యమని స్త్రీ విద్యాభివృద్ధికి కోసం కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఇప్పటికైనా విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా నాయకులు మాలోత్ ప్రత్యూష ఏ ఐ ఎఫ్ డీ ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజ్ కళాశాల ఉపాధ్యాయులు వాణి, స్వాతి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యం



మాడుగుల పల్లి జనవరి 3 (వాయిస్ టుడే )ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కన్నెకల్ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. దేశానికి తొలి మహిళా అధ్యాపకురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహనీయులకు నివాళులర్పిస్తూ రక్తదాన కార్యక్రమం నిర్మించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు నల్గొండకు చెందిన రక్ష బ్లడ్ సెంటర్ వారు రక్తదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ సర్నాల నాగరాజు మాట్లాడుతూ నేటి యువత ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఏ పిసి చైర్మన్ మారేపల్లి లక్ష్మి రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి కొండల్ వార్డ్ సభ్యులు అఖిల్ రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశికుమార్ ఉపాధ్యక్షులు గణేష్ సభ్యులు బంధారపు నరేష్ గంటెకంపు తేజ కొండేటి నవీన్ పగిడిమర్రి హరి కాటేపల్లి మల్లేష్ స్వర్ణాల రమణ రమేష్ రంజిత్ వర్ధన్ మణి సాయి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## శబరిమల తరలిన అయ్యప్ప స్వాములు

మక్తల్ డిసెంబర్ 03 వాయిస్ టుడే ప్రతినిధి: మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పది మంది పైగా అయ్యప్ప స్వాములు శనివారం శబరిమల బయలుదేరారు. గ్రామం గ్రామంలోని అప్ప స్వామి సన్నిధానంలో ఇరుముడి ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దీక్ష సమయంలో నిత్య అన్నదానంకు సహకరించిన సర్పంచ్ రవితేజతో పాటు ఇతరులను శాలువా కప్పి సత్కరించారు. శబరిమల తరలిన వారిలో మాసనోళ్ల శ్రీధర్ గురుస్వామి. అంజి గురు స్వామి, రాము గురు స్వామి. వెంకటేష్, అజయ్ ,మురారి, రాజు, అరవింద్, బిట్టు, శివ ,గణేష్, మహేష్ స్వాములు, విద్యా సాగర్ తదితరులు ఉన్నారు.

# గౌడ సర్పంచ్‌లు ఆదర్శవంతమైన పాలన అందించాలి

### గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామ్మోహన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



తొర్రూరు, జనవరి 3 వాయిస్ టుడే : జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ లు ఆదర్శవంతమైన పాలన అందించి మిగతా వారందరికీ స్ఫూర్తిని ఇవ్వాలని గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం మోహన్ గౌడ్,జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస గౌడ్ లు అన్నారు.

గోపా జిల్లా శాఖ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ సౌజన్యంతో స్థానిక వికాస్ హైస్కూల్ నూతన భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి నూతన ఎన్నికైన 15 మంది గౌడ సర్పంచులను ఒకే వేదిక పైకి ఆహ్వానించి శాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గోపా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తొర్రూర్ లో గౌడ సహకార పరపతి సంఘం,కౌండిన్య సహకార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ మరియు కంఠమహేశ్వర సహకార పరపతి సంఘాల సమన్వయంతోటి ఈ ప్రాంతంలో పేద పిల్లల అభ్యున్నతికి పాటుపడుతున్నామని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాలు, వివిధ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. తాడిచెట్టుపై నుంచి పడి ఇబ్బందులు పడిన కుటుంబాలను సహాయం చేస్తూ, భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.

గౌడ సర్పంచులను జిల్లా గోపా ఆధ్వర్యంలో సన్మానించు కోవడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలలో గౌడ కులస్తులు గౌడ కులస్తులు సత్తా చాటాలని అన్నారు.తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లంతా మన మూలాలను మరిచిపోకుండా ఒకరికొకరు పూర్తిస్థాయిలో సహకరించుకొని పార్టీలకతీతంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరు పాపన్న సైనికుడుగా పని చేస్తే ఆయన ఆశయాలను నేరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని తమ పాఠశాలలో జరుపుకునే విధంగా అవకాశం కల్పించిన గోపా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జనగాం జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్,రాయిపల్లి యాకయ్య గౌడ్ దేశానికి ప్రధాని, రాష్ట్రానికి సీఎం ఎలాగో గ్రామానికి సర్పంచ్ పదవి అంత కీలకమైందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చీకటి మొగిలి గౌడ్, బత్తిని వీరన్న గౌడ్, పులి నరసింహా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్, తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి గంధసిరి కృష్ణ, మానుకోట డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దికొండ శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సహకార పర్పస్ సంఘ అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, కంఠమహేశ్వర సహకార పర్పస్ సంఘ అధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ రమేష్ గౌడ్,గౌడ నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు,బండి దీపక్ గౌడ్,చిరగాని రమేష్ గౌడ్, బిక్షం గౌడ్, బాలగాని నరసయ్య గౌడ్ కుంభం మహేష్ గౌడ్ , వెంకన్న గౌడ్, పనస ప్రవీణ్ గౌడ్, రావుల శోభన్ బాబు గౌడ్, చీకటి రమేష్ గౌడ్ ,కొండంవసుందర్ గౌడ్,, జనార్దన్ గౌడ్, నగేష్ గౌడ్, జలగం రామ్మూర్తి గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మోడెం సోమనర్సయ్య గౌడ్ బలగాని వెంకన్న గౌడ్ రావుల సదానందం గౌడ్, రావుల యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

### ఆలయం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

కొండగట్టు, జనవరి03 (వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ ఇలవేల్పు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి పూర్వకంగా ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం అనంతరం 2024లో పవన్ కళ్యాణ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంలో కొండగట్టు అంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.35.19 కోట్ల అంచనా వ్యయంతో టి.టి.డి. సహకారంతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేశారు. టి.టి.డి.ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలసి ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ కు తెలంగాణ దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రధాన స్థానాచార్యులు కపీంద్ర స్వామి పవన్ కళ్యాణ్ ను సంప్రదాయబద్ధంగా ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయస్వామికి ఇరువైపులా ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ లక్ష్మీ అమ్మవార్లకు అర్చనలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు అందించి,స్వామి వారి తీర్థ ప్రసాదం అందచేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్,ఈవో టి. శ్రీకాంతరావు స్వామి వారి చితపటాన్ని బహూకరించారు.పవన్ కళ్యాణ్ తో టీటీడీ బోర్డు మెంబర్ బి.ఆనందసాయి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ సలహదారు గోవింద్ హరే,జనసేన ప్రధాన కార్య దర్శి రామ్ తాళ్లూరి,ఆర్ కె సాగర్ శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.



## మానస దేవి అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ అనుముల భాస్కర్,పాలక వర్గం,గ్రామస్తులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 3: బోయినపల్లి మండలం నీలోజి పల్లి సర్పంచ్ అనుముల భాస్కర్ పాలక వర్గ సభ్యులతో ,గ్రామస్తులతో కలిసి స్వయంభూ మానస దేవి నీ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభు వెలసిన మానస దేవి టెంపుల్ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషం అమ్మవారి దీవెనలు నీలోజిపల్లి గ్రామ ప్రజలందరికీ అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు



## తహసిల్దార్,ఎంపీడీవోలను కలిసిన సర్పంచ్ ఏనుగుల కనకయ్య

వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 3: బోయినపల్లి మండలం విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య తహసిల్దార్ నారాయణ రెడ్డి,ఎంపీడీవో జయశీల లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.ఆయన వెంట జగ్గారావు పల్లి సర్పంచ్ సుద్దాల మధు తదితరులు ఉన్నారు.

## టియుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ




తొర్రూరు, జనవరి 3 వాయిస్ టుడే : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్‌ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు విద్యా వ్యవస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని,టియుటిఎఫ్ ద్వారా ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో నిరంతరం కృషి జరుగుతోందని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్, ఫెడరేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 4 జనవరి 2026

# 69వ జాతీయ కబడ్డీ పోటీలకు 33 జట్లు రిజిస్ట్రేషన్ పూర్తి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 3: పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 7వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్-17 బాలుర విభాగంలో నిర్వహించబడనున్నాయని, మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బిహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా & నగర్ హవేలీ డామన్ & డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవి ఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్ వి ఎస్), సీబీఎస్ఈ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్సీఈ (ఐసిఎస్ఈ), విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ జాతీయ క్రీడా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత పెంచేలా సంబంధిత శాఖలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు.




# మల్లంపల్లి గ్రామంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు..

### మొదటి బహుమతి మార్క సాధన, రెండవ బహుమతి దాసరి అనూష

వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 4 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో రాబోయే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా మహిళ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు చాలా మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి నలుగురికి బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ మ్యాక ఎస్తేరా ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనందాసు సురేష్ మరియు వార్డ్ మెంబర్లు కార్యదర్శి సతీష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సూదుల సతీష్, మహిళా సంఘాల అధ్యక్షులు సిఏలు పాల్గొన్నారు.



# పోతారం ఎస్ గ్రామంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు

### మొదటి బహుమతి ఎదులాపురం లక్ష్మి, రెండవ బహుమతి దొంతర వేణి లక్ష్మి

వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 4 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామంలో రాబోయే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా మహిళ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు చాలా మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 28 మంది పోటీలో నిలిచారని అందులో మొదటి ఐదుగురికి బహుమతులు అంతేకాకుండా.

పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. అంతేకాకుండా ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా పోతారం ఎస్ గ్రామ మహిళలు జిల్లా స్థాయి పోటీలో పాల్గొని బహుమతులు సాధించారని ఇప్పుడు కూడా మొదటి ఐదు స్థానాల్లో బహుమతులు సాధించిన మహిళలు జిల్లా స్థాయి నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ మరియు వార్డ్ మెంబర్లు కార్యదర్శి , కాంగ్రెస్ యూత్ నాయకులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిళా సంఘాల అధ్యక్షులు సిఏలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమం

### -పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ / నర్సంపేట (వాయిస్ టుడే) జనవరి 03: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ హైస్కూల్, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయనీయులతో కలిసి బీసీ సంక్షేమ వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు, డఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్ లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయులరాలైన సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించిన ఢఫోడిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్, బాలాజీ మహిళా కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సావిత్రిబాయి పూలే దంపతులు 180 సంవత్సరాల క్రితం వేసిన విద్య పునాదులే నేటి మహిళా స్వేచ్ఛకు ప్రధాన కారణం అని కులాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ... మహిళల సాధికారతకు తల్లి



సావిత్రిబాయి పూలే నిలువెత్తు రూపం దేశంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢ నమ్మకాల నిర్మూలనను రూపుమాపటం కోసం శ్రమించిన వీరనారి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, డఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్, బాలాజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజ్, బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, మారపాక రమేష్ ముదిరాజ్, మహిళా ఉపాధ్యాయనీయులు రీటా, ఇందుమతి, శశికళ, విజయలక్ష్మి, కిరణ్మయి, అనుష, మౌనిక, జుబేదా బేగం, బీసీ సంఘం నాయకులు గుంటుక రాజ్ కుమార్, తడిగొప్పుల ప్రవీణ్, సురేష్, విష్ణు, రవీందర్, సంతోష్, కిషోర్, మధు, రవి కుమార్ లతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.



# పందిళ్ళ గ్రామంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు

### మొదటి ఆరుగురికి భాగస్వామ్య బహుమతి అందజేసిన సర్పంచ్ తోడేటి రమేష్

వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో రాబోయే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా మహిళ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు చాలా మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 120 మంది పోటీలో నిలిచారని అందులో మొదటి ఆరుగురికి భాగస్వామ్య బహుమతి అంతేకాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఉప సర్పంచ్ పెండ్యాల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. అంతేకాకుండా సర్పంచ్ తోడేటి రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా పందిళ్ళ గ్రామ మహిళలు జిల్లా స్థాయి పోటీలో పాల్గొని బహుమతులు సాధించారని ఇప్పుడు కూడా మొదటి ఆరు స్థానాల్లో బహుమతులు సాధించిన మహిళలు జిల్లా స్థాయి నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి మరియు వార్డ్ మెంబర్లు కార్యదర్శి , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమారస్వామి నాయకులు , మహిళా సంఘాల అధ్యక్షులు సిఏలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జహీరాబాద్ మహిళా అధ్యక్షురాలు అస్మా



ఝురాసంగం జనవర 03 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా ఆధ్వర్యంలో జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో నిరుపేద మహిళ కుటుంబానికి చెందిన అమ్మాయి వివాహం కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అస్మా మాట్లాడుతూ, “మహిళలను సాధికారపరచడం మా ప్రాధాన్యత. వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడం, అమ్మాయిల సంక్షేమాన్ని ప్రోత్సహించడం ఈ ఆర్థిక సహాయం ప్రధాన లక్ష్యం” అని కుటుంబీకులకు తెలియజేశారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, మహిళలు. సమస్యలను పరిష్కరించడంలో మహిళా కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుండుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయ్ పూలే జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జనవరి 3 : జడ్చర్ల /బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలమాల తో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయ్ పూలే అని ,అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని , మహిళా అభివృద్ధికి 1848 లో పూనాలో పాఠశాల స్థాపించి ఎంతోమంది మహిళల అభివృద్ధి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏరియలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులపై ప్రత్యేక చొరవ

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 3 : కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం, జీఎం యొక్క ప్రత్యేక చొరవతో కొత్తగూడెం ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్ గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తప్పనిసరిగా సిఎంపిఎఫ్ / ఈపీఎఫ్ నెంబర్ కలిగి ఉండి వారి నెలసరి జీతం నుండి సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీలపై దశలవారీగా సంబంధిత అధికారులతో సిఎంపిఎఫ్ అధికారులతో రివ్యూ మీటింగ్ ను కండక్ట్ చేసి కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా నెలసరి జీతం (సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీ) అయి వచ్చేలా చేపట్టడం జరిగింది. తద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా మార్చి 2024 వరకు సీఎంపిఎఫ్ రికవరీ అమౌంట్ తెలియజేయు స్లిప్పులను 01.01.2025 నూతన సంవత్సర వేడుకలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. అలాగే 2025 సంవత్సరంలో రికవరీ అయినా అమౌంట్ వివరాలను తెలియజేసిన స్లిప్పులను కూడా త్వరితగతిన పంపిణీ చేయుటకు కావలసిన వివరములను సీఎంపీఎఫ్ అధికారులతో చర్చలు జరపడం ద్వారా వీలైనంత తొందరలో మార్చ్/ 2025 వరకు రికవరీ అయిన సీఎంపిఎఫ్ అమౌంట్



వివరములు తెలియజేసే సీఎంపిఎఫ్ స్లిప్ లను ఇవ్వడం జరుగుతుంది రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా సిఎంపీఎఫ్ సి-కేర్ ఆన్లైన్ పోర్టల్ లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా తమ సమస్సరాంతర బ్యాలెన్స్‌ను చూసుకోవడానికి కాంట్రాక్టు ఉద్యోగుల మాస్టర్ డేటా పొందుపరచడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది.

అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై ప్రాణాలు కోల్పోయినట్లయితే వారికి తప్పనిసరిగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ అయ్యేలా ప్రతి ఒక్కరికి హెచ్డిఎఫ్సి బ్యాంక్ నందు ఖాతా కలిగి ఉండేలా చర్యలు చేపట్టడం జరిగింది.

అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన ఈఎస్ఐ సౌకర్యం పై అవగాహన సదస్సు సభ్యత్వ రిజిస్ట్రేషన్ లను కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బంది తో ఈఎస్ఐ సౌకర్యము పై అవగాహన సదస్సును 08.10.2025 %ఒ% 09.10.2025 లలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కాన్ఫరెన్స్ హాల్ నందు ఈఎస్ఐసి అధికార బృందం హైదరాబాద్ వారిచే అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్క కాంట్రాక్టు తన దగ్గర పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగి ఈఎస్ఐ సౌకర్యాన్ని లబ్ధి పొందేలా చర్యలు చేపట్టారు. తద్వారా సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భద్రతా బీమా) సౌకర్యాన్ని అందించేందుకు సింగరేణి యాజమాన్యం వారు ఈ అవగాహన తన ఏర్పాటు చేశారని ఈ సౌకర్యం కేవలం కార్మికులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకూ వర్తించనుందని, దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ సౌకర్యాలు పొందగలుగుతారని తెలియజేసారు.

# పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లనే కర్ల రాజేష్ మృతి

## ఎమ్ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యకులు డా.మందకృష్ణ మాదిగ



హుజూర్‌నగర్ జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి) : కోదాడ డివిజన్ పరిధిలోని చిలుకూరు మండల కేంద్రానికి చెందిన కర్ల.రాజేష్ మరణం ముమ్మాటికి లాకప్ డెత్ అని, రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐ సురేష్ రెడ్డి పై నేటికిని చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎమ్ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మందకృష్ణ మాదిగ ఆరోపించారు. శనివారం కర్ల.రాజేష్ మృతికి ముందు హుజూర్ నగర్ సబ్ జైలులో కస్టడీలో ఉండి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందగా అక్కడ జరిగిన విషయాలు తెలుసుకునేందుకు మందకృష్ణ మాదిగ సబ్ జైలు అధికారి మంగ్తా నాయక్, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా.ప్రవీణ్, ఆరోజు విధుల్లో ఉన్న డాక్టర్లు సిబ్బంది తో మాట్లాడారు. అనంతరం ఆర్.అండ్.బీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... కర్ల రాజేష్ మృతికి పోలీసులే కారణం. చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, పోలీసులు రాజేష్ ను అక్రమ నిర్బంధం చేసి థర్డ్ డిగ్రీ చేయడం వల్లనే రాజేష్ మృతి చెందాడని ఈ విషయాన్ని కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నంలో పోలీసులు డాక్టర్లు, జైలు సిబ్బంది కోదాడ ఎమ్.ఎల్.ఎ ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నవంబర్ 8 రాజేష్ పై చిలుకూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు, అదే రోజు ఎఫ్ఐఆర్, 9 న అరెస్ట్ 10 న రిమాండ్ 16 న మృతి చెందినట్లు పోలీసులు తయారు చేసిన రిపోర్ట్ అంతా తప్పుల తడకగా పొంతన లేకుండా ఉందన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ మృతి పై ఇచ్చిన ఫైనల్ రిపోర్ట్ లో మేళ్ళచెరువు ఎస్ఐ గా, చిలుకూరు ఎస్ఐ గా సురేష్ రెడ్డి పేరే ఉండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజేష్ ను నవంబర్ 4 ననే పోలీసులు తీసుకెళ్లగా 8 న ఎఫ్ఐఆర్ ఐతే మరి 4 నుంచి 7 వరకు రాజేష్ ఎక్కడున్నాడు ఎమ్ చేసారు. ఆ విషయాలు ఎందుకు చెప్పడం లేదు. అంటే అక్రమంగా రాజేష్ ను నిర్బంధం చేసి అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి తరువాత కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో రిమాండ్ చేసి హుజూర్ నగర్ సబ్ జైలు కు తరలించారన్నారు. రిమాండ్ చేసే సమయంలోనే రాజేష్ ఆయాసం తో బాధపడుచుండగా పోలీసులు కోర్టు ప్రాంగణంలోనే ఇంజక్షన్ వేయించారని, కనీసం హాస్పటల్ కూడా తీసుకెళ్లలేదని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. సబ్ జైలు లో అనారోగ్యానికి గురైన రాజేష్ స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స చేసిన ప్రయోజనం లేకపోవడం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేయడం అక్కడినుంచి ఆసుపత్రికి తరలించిన రాజేష్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. రాజేష్ కు పోస్టుమార్టం చేసిన డా. లక్ష్మీకాంత్ రెడ్డి గుండెపోటు తో మృతి చెందినట్లు రిపోర్ట్ ఇచ్చాడు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో రాజేష్ మృత దేహానికి పోస్ట్ మార్టం తీసే సమయంలో కోదాడలోని మయూరి ల్యాబ్ కు చెందిన రామకృష్ణారెడ్డి చే వీడియో తీయించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ చే పోస్టుమార్టం, కోదాడకు రామకృష్ణారెడ్డి ని హైదరాబాద్ కు తీసుకుపోయి గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం వీడియో తీయించడం, హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో 3 రోజులకే సీసీ కెమెరాల డేటా డిలీట్ కావడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రాజేష్ తల్లి రాజేష్ మృతిపై కోదాడ పోలీసులకు రెండు సార్లు పిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదన్నారు. ఇదే విషయంలో రాష్ట్ర డీజీపీ కి పిర్యాదు చేస్తే రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ని ఎస్పీ ఆఫీస్ కు అటాచ్ చేసి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ను సస్పెండ్ చేశారు. ఎస్ఐ సురేష్ రెడ్డి పై రాజేష్ మృతి విషయంలో ఎఫ్ఐఆర్ అయి, ఎస్సి అట్రాసిటీ కేస్ ఐన వ్యక్తి విధుల్లో ఎలా ఉంటాడు, ఆయనను నేటికిని ఎందుకు సస్పెండ్ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన కర్ల రాజేష్ లాకప్ లో డెత్ ఐతే ఆ విషయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు వారి కుటుంబాన్ని పరామర్శిచడం లేదన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి టీపీసీసి అధ్యక్షునిగా ఉన్న టైం మరియమ్మ లాకప్ డెత్ జరగగా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ కు పిర్యాదు చేసారని, రాజేష్ మృతి విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నాడో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే రాజేష్ మృతి పై సిట్టింగ్ జడ్జ్ తో విచారణ చేపట్టాలని, సిట్ టీమ్ లో సూర్యపేట జిల్లాకు చెందిన పోలీసులు లేకుండా నిస్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, సబ్ జైళ్లలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలని బాధ్యులైన అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 9 న కోదాడలో కర్లరాజేష్ సంతాపసభ నిర్వహించనున్నట్లు మంద కృష్ణమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు బచ్చలకూరి ప్రసాదు చింతిరాల నాగయ్య, మంద నాగరాజు, ఎంజెఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ రెడపంగు.వెంకటేశ్వర్లు మంద వెంకటేశ్వర్లు మీసాల శరత్, కస్తాల దిలీప్, పల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో నూతన సర్పంచి అభినందనగా కేక్ కటింగ్ కార్యక్రమం

ముదిగొండ మండలం జనవరి 3 వాయిస్ టుడే : గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచి కందుల బాలచందర్ వార్డ్ మెంబర్ షేక్ ఖాసీం చేతుల మీదుగా పంచాయతీ సెక్రెటరీతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నూతన సర్పంచి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా పాలన సాగిస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



ముదిగొండ మండలం జనవరి 3 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సలీమా ఖాసీం కార్యదర్శి సురేష్ సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రి భాయ్ సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలు అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సమాజ సేవకులు మహమ్మద్ ఖాసీం బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం

### పాల్గొన్న ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా౹౹ఎ.చంద్రశేఖర్



కోహిర్, వాయిస్ టుడే ఝరాసంగం జనవరి 3: కోహిర్ మండలంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా౹౹ఎ.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని విధాలుగా అన్ని సంక్షేమా పథకాలను అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ , కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాక్సూద్ అహ్మద్,నరసింహా రెడ్డి,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి,రాందాస్, మహిళ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్,మాజీ ఎంపీపీ షౌకత్,కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్,నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధ్రువమూర్తులకు పంచామృత అభిషేకం

హుజూర్ నగర్ జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో ఉన్న అన్ని ధ్రువమూర్తులకు మరియు ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా భక్తులకు స్వామివార్లు నిజరూప దర్శనం ఇచ్చారు.



## అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ

ముదిగొండ మండలం జనవరి 3 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని కట్టకూరు, సీతారాంపురం గ్రామం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు మరియు ఉప సర్పంచ్ కొత్తపల్లి పద్మ మరియు నాగార్జున చేతుల మీదుగా పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు తొలి దశ నుండి అంగన్వాడి సెంటర్లో పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వం ఇచ్చే పోషక ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సెంటర్లో ఘనంగా స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి అంగన్వాడి టీచర్ హైమావతి మరియు రేణుక స్కూల్ టీచర్లు ఏఎన్ఎం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## కామ్రేడ్ పారుపల్లి పిచ్చయ్య చిత్రపటానికి ఘన నివాళి

హుజూర్ నగర్ జనవరి 03 వాయిస్ టుడే ప్రతినిధి: హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ పారుపల్లి పిచ్చయ్య 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన. హుస్సేన్ మాట్లాడుతూ కామ్రేడ్ పారుపల్లి పిచ్చయ్య గ్రామంలో పార్టీని ప్రజల సమస్యల మీద భూ పోరాటాలతోపాటు రైతు మహిళల సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించారని ఎన్ని కష్టాలు వచ్చినా చివరి వరకు సిపిఎం పార్టీ కోసం పనిచేసిన మహా నాయకుడు కామ్రేడ్ పిచ్చయ్య అని ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ గ్రామంలో మనమందరం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాదూరి. నరసింహ చారి తంగేళ్ల. వెంకటచంద్ర నూకల. లక్ష్మి నరసమ్మ పారుపల్లి. పూర్ణావతి శాఖమూరి .శశికళ తంగళ్ళ. గోపరాజు జింకల .గోపి జింకల. లింగయ్య తేలుపుట్ల. శీను సప్పరాజు. సైదులు తేలుపుట్ల. కుమార్ బిందు .చిట్టెమ్మ సిక్కుల .పుష్ప కట్ట. కృష్ణారావు పారుపల్లి .శ్రీనివాస్ జింకల .సంబయ కట్ట .చిన్న గోపాలరావు వెంగల్రెడ్డి. నారాయణరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో పనిచేసిన అనుభవం మర్చిపోలేనిది

### - బదిలీపై వెళ్లిన నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ జనవరి 3 (వాయిస్ టుడే): నల్గొండ జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన 14 నెలల కాలం మర్చిపోలేనిదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో జిల్లా అధికారుల సహకారం మరువలేనిదన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులందరూ సహకారం అందించాలని కోరారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని జ్ఞాపికలు, శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా, మండల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ రాయారపు ఉమారాణి వెంకన్న



మాడుగులపల్లి జనవరి 3 (వాయిస్ టుడే): మాడుగులపల్లి మండల పరిధి సీత్య తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ శ్రీను నాయక్ మాతృమూర్తి జీజా శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాయరాపు ఉమారాణి వెంకన్న మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ సైదానాయక్ వార్డ్ సభ్యులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ జర్నలిస్టు

వాయిస్ టుడే ఝరాసంగం జనవరి 03: ఝరాసంగం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రాయికోటి నర్సింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హన్మంత్ రావు పాటిల్ మాట్లాడుతూ....ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పార్టీల వ్యత్యాసం లేకుండా అందరికీ న్యాయం చేయడం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానం, ప్రజా సంక్షేమానికి అందించే పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు సీనియర్ జర్నలిస్టు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఝరాసంగంలో అన్ని స్థానాలు కైవసం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రుద్రప్ప పాటిల్, నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవంలో పాల్గొన్నా యంపి సురేష్ కుమార్ షేట్కర్

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.చంద్రశేఖర్

ఝరాసంగం (వాయిస్ టుడే) జనవరి 03: మొగుడంపల్లి మండలం లో శ్రీ మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మ వారి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువా,పులమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్. కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి , మండల అధ్యక్షులు మక్సుద్ ,శ్రీనివాస్ రెడ్డి , మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బసుం ,తదితరులు పాల్గొన్నారు..



## హాస్టళ్లలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి

### - బీసీడబ్ల్యూఓ సంజీవ

### - హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నల్లగొండ జనవరి 03 (వాయిస్ టుడే): బీసీ హాస్టల్లో విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తామని బీసీడబ్ల్యూఓ ఎ. సంజీవ అన్నారు. శనివారం నల్లగొండలో బీసీ బాలికల హాస్టళ్లైన బీసీ జీహెచ్ (బి) విద్యార్థినులకు నోటుబుక్ లు, పెన్నులు, ఇతర స్టేషనరీ వస్తువులు, బెడ్‌షీట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జి.లక్ష్మి, యాదమ్మ, విద్యార్థులు,



హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం నాగుల కిరణ్ బాబు

మందమర్రి, జనవరి 3 (వాయిస్ టుడే): బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఎస్పీ మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు మాట్లాడుతూ%" % సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చదువుకు దూరంగా ఉంచబడిన మహిళలకు విద్య ద్వారా సామాజిక న్యాయం సాధ్యమని చాటి చెప్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారంటే అది సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితమని తెలిపారు. వంటింటికే పరిమితమైన మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మతిన్ ఖాన్, మందమర్రి మండల అధ్యక్షులు రహీం బాబా, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, రవి, తిరుపతి గోపి తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

ఖమ్మం నేరవిభాగం: ఆస్తి వివాదంతో పెద్దమ్మని హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఖమ్మం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు తెలిపారు. బొక్కలగడ్డలో నివసించే మోటె రాములమ్మ(70) పై ఆస్తి వివాదంతో మరిది కుమారుడు మోటె శేఖర్ జనవరి 1 కత్తితో విచక్షణరహితంగా దాడి చేయటంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం విదితమే. అడ్డుకోబోయిన పక్కింటిలో నివసించే మహేశ్‌కూ గాయాలయ్యాయి. రౌడీషీటరైన శేఖర్‌ని అదుపులోకి తీసుకొని అతని నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని, ద్విచక్రవాహనం, ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. శేఖర్‌ని న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



# కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటన

# రూ.35.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయం నిర్మాణానికి టిటిడి నిధులు

జగిత్యాల, జనవరి 3 : వాయిస్ టుడే ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) సహకారంతో రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ పర్యటనలో టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి సభ్యులు పవన్ కళ్యాణ్‌తో కలిసి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ హెలిప్యాడ్‌కు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని, స్వామి కృప వల్లే తనకు పునర్జన్మ లభించిందని పేర్కొన్నారు. ఆలయ అధికారులు గతంలో అభివృద్ధి అవసరాలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే తాను సహకారం అందిస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు.

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు.

గిరి ప్రదక్షిణ మార్గాన్ని మరింత సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందని, అవసరమైతే తానే స్వయంగా కరసేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు.

కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ :

ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడం, టిటిడి ద్వారా రూ.35.19 కోట్ల నిధులు అందించడం చారిత్రక ఘట్టమని అన్నారు. దీక్ష విరమణకు వచ్చే భక్తులకు వసతి సమస్యలు లేకుండా ఉండేందుకు 96 గదుల సముదాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం తరఫున కూడా మరిన్ని నిధులు కేటాయించి కొండగట్టు ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ :

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తెచ్చి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు బి. ఆనందసాయి, బి. మహేందర్ రెడ్డి, టిటిడి ఎల్ఏసీ చైర్మన్ ఎన్. శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, ఆలయ ఈవో, జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘన 2లక్షల జరిమానా

### ముగ్గురిపై కేసులు, తహసిల్దార్ ముందు హాజరుపరిచిన పోలీసులు

హుజూర్ నగర్ జనవరి 03 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్నగర్ పట్టణంలో బైండోవర్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.గతంలో పట్టణంలోని పీర్లచవిడి ప్రాంతంలో గొడవలకు పాల్పడిన వ్యక్తులపై పోలీసులు ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

పీర్లచవిడి వద్ద జరిగిన గొడవలకు సంబంధించి
1) కుంచరాపు శ్రీకాంత్ (తండ్రి: కొటయ్య),
2) తమ్మిశెట్టి నర్సింహా (తండ్రి: గిరి),
3) మహమ్మద్ షారుఖాన్ (తండ్రి: నాజీరుద్దీన్) అనే



ముగ్గురిని హుజూర్ నగర్ తహసిల్దార్ ఎదుట హాజరుపరిచి, సత్ప్రవర్తనతో ఉంటామని, శాంతి భద్రతలకు భంగం కలిగించమని హామీ తీసుకొని ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున బైండోవర్ విధించడం జరిగింది అయితే, ఈ ముగ్గురు వ్యక్తులు తేదీ 01-01-2026 న మరోసారి ఇరువర్గాల మధ్య గొడవలకు పాల్పడి బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వారిపై మరలా కేసులు నమోదు చేసి, ఒక్కొక్కరికి రూ.2 లక్షల జరిమానా సొత్తు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల జైలు శిక్ష విధించేలా శనివారం హుజూర్ నగర్ తహసిల్దార్ ఎదుట ఫోర్ఫిట్ (బైండోవర్) ప్రక్రియ కోసం హాజరుపరిచినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా బైండోవర్ నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే, జరిమానా సొత్తు ఫోర్ఫిట్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. హుజూర్నగర్ పట్టణ ప్రజలు శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని సీఐ చరమంద రాజు ప్రజలకు విజ్ఞప్తి